



శ్రావణ శోభ..

శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మీ నోములు నోచారు. ఒకరికొకరు వాయినం ఇచ్చుకున్నారు. సిద్దిపేటలోని సంతోషిమాత ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాఖీ పౌర్ణమి రోజున సంతోషిమాత అమ్మవారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు తెలిపారు.

- సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి)



సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సిద్దిపేటలో సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు



ఊరికి పోదాం.. రాఖీ కడదాం

శ్రావణ శుక్రవారం, శనివారం రాఖీ పండుగ సందర్భంగా పలువురు సిద్దిపేట పట్టణం నుంచి సొంత గ్రామాలకు బయలుదేరారు. తెల్లవారుజాము నుంచే సిద్దిపేట బస్టాండ్ రద్దీ మారింది. పండుగ సందర్భంగా ఆర్టీసీ మూడు రోజుల పాటు ప్రత్యేక బస్సులు నడుపుతున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

(సిద్దిపేట జిల్లా ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి)

లంచాలు తీసుకుంటే ఫిర్యాదు చేయండి

- కలెక్టర్ హైమావతి

మద్దూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకుంటే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ హైమావతి సూచించారు. మద్దూరు మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, తహసీల్దార్ కార్యాలయంతో పాటు లద్నూరు పీహెచ్‌సీని శుక్రవారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతిలో రైతులు దరఖాస్తులు చేసుకున్న సాదాబైనామాలు, మ్యూటేషన్స్‌పై వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నందున ఆరా తీశారు. అనంతరం లద్నూరులోని 24 గంటల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులు, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. విధులకు హాజరు కాకున్నా సంతకాలుండడంతో పాటు డిప్యూటేషన్‌పై వెళ్లిన నర్సింగ్ ఆఫీసర్‌పై ఆరా తీశారు. ముగ్గురు వైద్యాధికారులున్నా ఎవరూ సక్రమంగా విధులకు రారని, నైట్ డ్యూటీలో ఎవరు ఉండడం లేదని, బీపీ మాత్రలు, ఇతరత్రా మందులు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని గ్రామస్తులు లిఖిత పూర్వకంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రిజిస్టర్‌లో నైట్ డ్యూటీలో ఉంటున్నట్లుగా రాసి ఉందని ఎవరు ఉన్నారని అడగగా సలాఖ్‌పూర్ సబ్‌సెంటర్‌లో ఉంటున్నట్లు వైద్యాధికారి సుధీర్‌రాజ్ చెప్పడంతో ఎక్కడ డ్యూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ విధులకు రాకున్నా చేర్యాల మండలంలోని ముస్త్యాల ఆస్పత్రిలో ఉన్నట్లు చెప్పడంతో వీడియో కాల్ చేశారు. అబద్ధం చెప్పినట్లుగా తేలడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మందులు లేవన్న విషయమై డీఎంహెచ్‌వో వైద్యాధికారి ధన్‌రాజ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మద్దూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సందర్శించి పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు.



ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్

- పరిశీలించిన మలేషియా కన్సల్టెంట్


నంగునూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్మెట్ట గ్రామంలో రూ.300కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తవడంతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఇటీవల కలెక్టర్ హైమావతి ఫ్యాక్టరీని సందర్శించి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మలేషియా కన్సల్టెంట్ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఫ్యాక్టరీలోని యంత్రాలను పరిశీలించారు. మరో పక్క ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శంకరయ్య, కిరణ్‌కుమార్, ఓఎస్‌డీ శ్రీకాంత్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ ప్రణేష్‌గౌడ్, ఫ్యాక్టరీ ఇన్‌చార్జి, ప్రియూనిక్ ఇండియా కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు

అతిథికి అవస్థలు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరు నెలలుగా జీతాలు రాకపోవడం, ఈ విద్యా సంవత్సరం ఉద్యోగాలు రెన్యూవల్ కాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1654 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 62 మంది ఉన్నారు. సుమారు 12 ఏళ్లుగా గెస్ట్ లెక్చరర్లుగా కొనసాగుతున్న వీరికి ఈ ఏడాది రెగ్యులర్ అధ్యాపకుల నియామకంతో భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది.

- సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి)

- ఆరునెలలుగా గెస్ట్ లెక్చరర్లకు అందని వేతనాలు
- రెన్యూవల్ కాని ఉద్యోగాలు
- అమలుకు నోచని ప్రభుత్వ హామీ



గతేడాది రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను ప్రభుత్వం కొనసాగించింది. కానీ, ఈ విద్యా సంవత్సరంలో టీజీపీఎస్సీ ద్వారా నియమితులైన 1256 మంది రెగ్యులర్ అధ్యాపకులు విధుల్లో చేరారు. మిగిలిన 580 మందిని మాత్రమే ఈ విద్యా సంవత్సరం కొనసాగిస్తున్నారు. అయితే జిల్లాలోని 62 మందికి ఇప్పటి వరకు ఉద్యోగాలు రెన్యూవల్ కాలేదని అతిథి అధ్యాపకులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం రెండు, మూడు నెలలకు అతిథి అధ్యాపకులకు గౌరవ వేతనం చెల్లిస్తుంటారు. కానీ గత విద్యా సంవత్సరం డిసెంబరు, జనవరి, ఫిబ్రవరితో పాటు ఈ ఏడాది జూన్, జూలై, ఆగస్టుకు సంబంధించి ఆరు నెలల జీతాలు ఇంకా రాలేదు. ప్రతి పీరియడ్‌కు రూ.390 చొప్పున నెలకు 72 పీరియడ్లకు రూ.28,080 గౌరవ వేతనం లభిస్తుంది. ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల మేనిఫెస్టో ఊసే లేదు

2023 సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకులకు 12 నెలలపాటు నెలకు రూ. 42వేల వేతనంతోపాటు ఉద్యోగ

మిగతా 8వ పేజీలో

దుబ్బాకలో డెంగ్యూ కలకలం..

- రామక్కపేట, చెల్లాపూర్‌లో కేసులు
- వైద్య సిబ్బంది అప్రమత్తం

దుబ్బాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): దుబ్బాక మండలంలో డెంగ్యూ కేసులు నమోదవ్వడంతో మండలంలోని తిమ్మాపూర్, రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) సిబ్బంది అప్రమత్తమయ్యారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుతో పాటు, రామక్కపేట గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ రెండు ప్రాంతాల్లో ఇద్దరికి డెంగ్యూ నిర్ధారణ అయ్యింది. ఒకరు దుబ్బాక ఏరియా ఆసుపత్రిలో, మరొకరు రామక్కపేట పీహెచ్‌సీ పరిధిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. రెండు పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది డెంగ్యూ కేసులు నమోదైన రెండు చోట్ల ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. పారిశుధ్య సిబ్బంది ఆయా ప్రాంతాల్లోని పచ్చిగడ్డి, మురికి కాలువలు, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామక్కపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అదీబా, తిమ్మాపూర్ వైద్యులు డాక్టర్ ఉదయ్, సిబ్బంది చెరుకు భాస్కర్, ధనా తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

- జిల్లాలో గరిష్ఠంగా 111.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



ఎన్సాన్‌పల్లి చౌరస్తా వద్ద వర్షానికి గుంతలమయంగా మారిన రోడ్డు

సిద్దిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. వారం రోజులుగా కనిపించని వరుణుడు ఒక్కసారిగా దంచికొట్టాడు. జిల్లాలో గరిష్ఠంగా 111.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. జిల్లాలోని జగదేవ్‌పూర్ మండలంలో అత్యధికంగా 111.0 మి.మీ (11 సెం.మీ) వర్షపాతం నమోదైంది.

వారం తర్వాత వరుణుడి పలకరింపు

గతంలో విస్తారంగా కురిసిన వర్షాలతో రైతులు, ప్రజలు సంతోషించారు. కానీ ఆ తర్వాత

మిగతా 8వ పేజీలో



సిద్దిపేట పట్టణంలోని డబుల్ ఇళ్ల వద్ద నిలిచిపోయిన వర్షం నీరు

నమోదైన వర్షపాతం వివరాలు

మండలం	మి.మీ
దుబ్బాక	89.9
మద్దూరు	87.0
అక్బర్‌పేట-భూంపల్లి	86.8
కుకునూర్‌పల్లి	73.3
తొగుట	70.5
ధూళిమిట్ట	69.5
అక్కన్నపేట	62.3
గజ్వేల్‌లో	61.8
సిద్దిపేటఅర్బన్	45.5
సిద్దిపేట రూరల్	44.8
చేర్యాల	44.0
కోహెడ	42.5
మర్కూక్	39.5
నంగునూర్	39.3
నారాయణరావుపేట	37.8
హుస్నాబాద్	36.8
రాయపోల్	35.5
వర్గల్	34.0
దౌల్తాబాద్	29.5
బెజ్జంకి	28.0
కొమురవెల్లి	24.0
కొండపాక	24.0
ములుగు	21.3

కోనేరు.. ఇదేం తీరు..!

- కొమురవెల్లిలో పవిత్ర స్నానాలకు అవస్థలు
- పనిచేయని నీటిశుద్ధి యంత్రం
- అపరిశుభ్రంగా పరిసరాలు
- ఆధునికీకరించాలని భక్తుల డిమాండ్

కొమురవెల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి):ప్రసిద్ధ శైవక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం వద్ద ఉన్న కోనేరు దుస్థితి భక్తులను నిరాశకు గురిచేస్తోంది. కోనేరులో స్నానాలు చేసే పరిస్థితి లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొన్నిసార్లు కోనేరులో అసలు నీరే ఉండడం లేదు. నీరు ఉన్నా అపరిశుభ్రంగా ఉండడంతో పుణ్యస్నానాలు చేయాలని వచ్చిన భక్తులు నిరాశగా వెనుతిరుగుతున్నారు.



వృథాగా నీటిశుద్ధీకరణ యంత్రం



కోనేరులో అపరిశుభ్రంగా నీరు

కొంతమంది భక్తులు చేసేదేమీ లేక, తమ విశ్వాసంతో అదే మురికి నీటిలో స్నానం చేస్తున్నారు. రూ. 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాలు పనిచేయకపోవడంతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. భక్తులు కూడా పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, ప్లాస్టిక్ కవర్లు కోనేరులో వేయడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆధునికీకరణకు నోచుకోని కోనేరు

మల్లన్న దర్శనానికి యేటా భక్తుల తాకిడి పెరుగుతున్నా కోనేరు ఆధునికీకరణకు నోచుకోవడం లేదు. ఆలయానికి లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ, భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయాధికారులు విఫలమయ్యారని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నూతన సాంకేతికతతో కూడిన నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే మహిళల కోసం వస్త్రాలు మార్చుకునే గదులు నిర్మించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఆలయాధికారులు, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

కోనేరులో కవర్లు, పసుపు, కుంకుమ వేయకూడదు

భక్తులు కోనేరులో పసుపు, కుంకుమ, ప్లాస్టిక్ కవర్లు వేయడం వల్ల నీరు అపరిశుభ్రంగా మారుతోంది. కొన్నిసార్లు నీటి శుద్ధి యంత్రం సామర్థ్యానికి మించి భక్తులు స్నానాలు చేయడం వల్ల నీరు శుభ్రం కావడం లేదు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, కోనేరును ఆధునికీకరించే ప్రయత్నం చేస్తాం. అప్పటి వరకు భక్తులు కోనేరులో ప్లాస్టిక్ వస్తువులు వేయకుండా ఉండేలా మా సిబ్బందిని నియమిస్తాం. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం

- అన్నపూర్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి

చేపపిల్లల పంపిణీపై నీలినీడలు

- ఆగస్టు వచ్చినా జాడలేని టెండర్ ప్రక్రియ
- ఆందోళనలో మత్స్యకారులు

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఉచితంగా పంపిణీ చేసే చేపపిల్లల ప్రక్రియ ఈసారి ఆలస్యం అవుతోంది. సాధారణంగా ఏప్రిల్ లేదా మే నెలలో టెండర్ల ప్రక్రియ మొదలై చేప పిల్లలను చెరువుల్లో వదిలేవారు. కానీ, ఇప్పుడు ఆగస్టు వచ్చినా టెండర్ల ఊసే లేకపోవడంతో ఈ పథకం ఉంటుందా? లేదా? అని మత్స్యకారులు సందిగ్ధంలో పడ్డారు. సకాలంలో చేప పిల్లలు రాకపోతే వాటి పెరుగుదలపై ప్రభావం పడి, తాము నష్టపోతామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులు 1715 ఉన్నాయి. 378 మత్స్య సహకార సంఘాలున్నాయి. ఇందులో 40 మహిళ మత్స్య సహకార సంఘాలలో కలిపి 24,698 మంది మత్స్యకారులు చెరువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత ఏడాది కూడా చేప పిల్లల పంపిణీ ప్రక్రియ ఆలస్యంగా మొదలవ్వడంతో మొత్తం 4.49 కోట్ల చేపపిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా, కేవలం 12.34 లక్షల చేపపిల్లలు మాత్రమే పంపిణీ అయ్యాయి. మత్స్యకారులు చేప పిల్లలను బయట కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఈ ఏడాది అయినా పూర్తి స్థాయిలో చేపపిల్లలను పంపిణీ చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు. గత మూడేళ్లుగా కాంట్రాక్టర్లకు రూ. 4.50 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో కొత్త టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఈ విషయమై జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం వివరణ కోరగా, ప్రభుత్వ ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు.


నేరుగా డబ్బు అందించాలి




ప్రభుత్వం నేరుగా మత్స్య సహకార సంఘాలకే చేప పిల్లలు కొనుగోలు చేసేందుకు డబ్బు ఇవ్వాలి. దీనివల్ల నాణ్యమైన చేప పిల్లలను కొనుగోలు చేయగలుగుతాం. టెండర్ల ప్రక్రియలో జాప్యం వల్ల మేం నష్టపోతున్నాం

- పోతిరెడ్డి పరశురాములు మగ్దూంపూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల







సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70 - సంతోష్‌నగర్
SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
Cinepolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ART సినిమాస్ - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
UK సినీప్లెక్స్ - నాచారం
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
రంగ 70ఎంఎం - జీడిమెట్ల
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
వైజయంతి 70 ఎ/సి - నాచారం
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
BR హైటెక్ - మాదాపూర్
విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
వెంకటసాయి 70 ఎంఎం - కీసర
ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
Cinepolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ART సినిమాస్ - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
UK సినీప్లెక్స్ - నాచారం
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
అంజలి ఎ/సి - సికింద్రాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

హిందీ వెర్షన్



సాయిరాజా 70 - ముషీరాబాద్

SVC యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్
ముక్త 35 ఎంఎం - ఆబిడ్స్ | మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పూర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
ART సినిమాస్ - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
UK సినీప్లెక్స్ - నాచారం
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,10.30 | టివోలి - సికింద్రాబాద్ 1.40,10.40 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.20,8.05
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.35,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.35,10.20
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.45pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.20,7.15
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.45pm
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 8.00pm
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30pm
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.30pm
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50,7.00
మంత్రామాల్ - అత్తాపూర్ 7.30pm
సుధా - శాలిబండ 5.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,3.55
టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 12.00,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,4.25
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,7.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,7.35
ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.20pm
సినిమాస్ - బాలానగర్ 5.20pm
సినిమాస్ - చందానగర్ 5.20pm
సినీటౌన్ - మియాపూర్ 4.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,5.00
స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,7.00
ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 1.25,7.15
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,7.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,7.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.20,5.10,8.05,10.55
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.25,1.10,4.15,7.10,7.30,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.30,7.40,10.55
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.40,7.40,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,2.20,5.20,7.55,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.00,5.05,7.25,10.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.20,4.45,7.35,10.50
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్ 11.10,2.00,7.45,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20,5.25,7.55,11.10
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,2.00,4.35,7.50,11.05
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.40,7.45,11.00
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.45,11.00
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.45,1.45,7.50,11.05
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.15,4.30,7.45,10.50
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.55,4.10,7.25,10.40
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.25,4.30,7.25,10.40
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00,12.55,4.10,7.25,10.20
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.15,4.30,7.45,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40,1.15,4.35,7.55,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.20,10.30
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,4.25,7.45,11.05
సుధా - శాలిబండ 10.30 am, 10.50 pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,4.30,7.45,11.00
టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.00,1.15,4.30,7.45,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.20,4.15,7.10,10.25
ఏషియన్ ఎ.ఆర్.టి - వనస్థలిపురం 10.35,1.30,4.35,7.20,10.25
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,4.35,7.20,10.25
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.35,7.20,10.25
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.20,10.25
ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.20,4.15,7.25,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.20,4.15,7.25,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.30,4.35,7.20,10.25
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.45,7.20,10.40
మిరజ్ సినిమాస్ - బాలానగర్ 11.20,4.10,7.20,10.40
మిరజ్ సినిమాస్ - చందానగర్ 11.00,1.45,7.20,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.10,1.20,7.40,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.20,7.40,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.30
స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30,10.00
టివోలి - సికింద్రాబాద్ 1.50,7.40,10.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40 pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.00,2.00,6.00,9.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.35,7.20,10.25
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.40,4.50,8.00,11.10
యుకె సినీప్లెక్స్ - నాచారం 10.00,1.00,4.00,7.15,10.30

విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముక్త సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.30,2.30,6.30,9.45

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30 am | సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45 am

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,9.45
తారకరామ 70 - కాచిగూడ 7.45am
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00am
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.15
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15

సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 7.30 am
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 7.45 am
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 7.45 am
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 8.00 am
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 7.45 am
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 7.30 am
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 7.45 am
వైజయంతి 70 ఎ/సి - నాచారం 8.00 am
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 7.45 am
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 8.00 am
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 7.45am
తాళ్ళూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
BR హైటెక్ - మాదాపూర్ 7.45 am
విజేత 70 ఎ/సి - బోరబండ 8.00 am
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 8.00 am
ముకుంద్ 70 - మేడ్చల్ 7.45 am
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00 am
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00 am
ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 7.30 am
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 8.00 am
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 8.00 am
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00 am
సంగీత 70 - ఆర్.సి.పురం 8.00 am
యాదగిరి 70 - సంతోష్‌నగర్ 8.00 am
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 8.00 am
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 8.00 am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,11.25,8.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.00,10.15,4.05,7.20,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40,4.40,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.00pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am,11.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.40,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,7.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.40,11.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,10.55
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్ 10.20am,11.00pm
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.00am,01.25pm
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.25am,7.15pm
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.50am
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00am,10.30pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,7.00,10.40
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.15,7.00,10.40
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,7.00,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,10.45
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,7.00,10.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,10.30
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.35,9.35
సుధ - శాలిబండ 10.30,4.55,11.20
టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.00,4.20,7.45,11.10
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.15,7.20
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.10,4.25,7.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.10,4.30,7.35
రాధిక - కాప్రా 10.15am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.45
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20am,11.00pm
బాలానగర్ 10.20am,11.00pm
చందానగర్ 10.20am,11.00pm
సినీటౌన్ - మియాపూర్ 4.10pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00am
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,5.00
స్కైమాల్ - సనత్‌నగర్ 8.00,11.15
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.15
ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 10.15,10.30,1.35,4.30,7.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 7.45am
షా షహెన్‌షా - చింతల్ 7.45am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 7.30,7.40
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,4.00,7.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,1.15,4.35

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



జ్యోతి 70 ఎంఎం - ఆర్.సి.పురం 11.00am

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am
PVR ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.20pm
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
సినిమాస్ - బాలానగర్ 1.50pm
సినిమాస్ - చందానగర్ 5.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm
శ్రీనివాస - కరీంనగర్ 1.15pm | ఉషా ప్రసాద్ - నిజామాబాద్ 11.11am

SRI LAKSHMI PICTURES 9885291789

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సంగీత 70 - ఆర్.సి.పురం
శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
ఈశ్వర్ 70 - అత్తాపూర్
శివశక్తి 70 ఎంఎం - కాప్రా
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
సాయిరంగ 70 - మియాపూర్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక
వైజయంతి 70 ఎ/సి - నాచారం
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
BR హైటెక్ - మాదాపూర్
విజేత 70 ఎ/సి - బోరబండ
యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
విమల్ 70 ఎ/సి - బాలానగర్
శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
వెంకటేశ్వర - గుమ్మడిదల

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
ART సినిమాస్ - ఎల్.బి.నగర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సుధా - శాలిబండ
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
UK సినీప్లెక్స్ - నాచారం
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
సెన్సేషన్ - ఖైరతాబాద్

హిందీ వెర్షన్
రామకృష్ణ 70 ఎంఎం - ఆబిడ్స్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
సాయిరాజా 70 - ముషీరాబాద్
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
సుధా - శాలిబండ
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
మూవీమ్యాక్స్ - మౌలాలి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
సెన్సేషన్ - ఖైరతాబాద్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ

GEETHA FILM DISTRIBUTERS

దళితులపై దాడి.. సమగ్ర విచారణ జరిపించాలి

● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య


గ్రామంలో విచారణ చేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

చేగుంట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చేగుంట మండలం బి.కొండాపూర్ గ్రామంలో దళితులపై దాడి విషయంలో సమగ్ర విచారణ చేయాలని అధికారులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. కమిషన్‌కు ఫిర్యాదు అందగా ఆయన శుక్రవారం గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పీ నరేందర్‌గౌడ్ కూడా ఆయనతో ఉన్నారు. ఒక మైనర్ కిడ్నాప్ కేసు విషయంలో భైంసా పోలీసులు గ్రామానికి వచ్చారని, ఆ సమయంలో పోలీసులు తమపై దాడి చేశారని దళితులు కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, భైంసా పోలీసులు గ్రామీణులపై దాడి చేశారన్న ఆరోపణలను కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఖండించారు. చేగుంట పోలీసుల అతి ఉత్సాహం వల్ల దళితులపై దాడి జరిగిందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. దళితులపై పోలీసుల దాడి బాధాకరమని, దీనిపై జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విచారణలో రామాయంపేట సీఐ వెంకటరాజ గౌడ్, చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ సురేష్‌షెట్కార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతూ ముఖ్యమంత్రి రాసిన లేఖ

నారాయణఖేడ్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ శుక్రవారం తన పుట్టినరోజును ఢిల్లీలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో నిమగ్నమై, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామి కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి లేఖ రాయడం జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలందరికీ గౌరవదాయకంగా భావిస్తున్నట్లు సురేష్‌షెట్కార్ తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలేవి?

సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సిగాచి పరిశ్రమలో కార్మికుల మృతికి కారణమైన యాజమాన్యంపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ ప్రశ్నించారు. సిగాచి కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. 54 మంది కార్మికుల మృతికి కారణమైన యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.కోటి, క్షతగాత్రులకు రూ.50 లక్షల నష్టపరిహారం ఒకేసారి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

క్రైం కార్నర్

సిలిండర్ లీకై మహిళ మృతి

ఝరాసంగం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా ఏడాకులపల్లి గ్రామంలో ఈనెల 6న వంటగ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగిన ఘటనలో గాయాలైన గొర్రెకంటి శంకరమ్మ(65) హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందింది. స్థానిక ఎస్ఐ క్రాంతి కుమార్‌పాటిల్ కథనం ప్రకారం.. మృతురాలు శంకరమ్మతోపాటు కుమారులు ప్రభు, విఠల్ గాయాలకుగురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. శంకరమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మృతిచెందింది. శంకరమ్మ భర్త బక్కన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య


పవన్‌కల్యాణ్ (ఫైల్)

తూప్రాన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధను తట్టుకోలేక యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు. తూప్రాన్ ఎస్ఐ శివానందం కథనం ప్రకారం.. తూప్రాన్ మండలం దాతర్‌పల్లి గ్రామానికి చింతల పవన్‌కల్యాణ్(29) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. వ్యవసాయం, ఇతర కుటుంబ అవసరాలకు అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో గత నెల 13న పురుగుల మందు తాగాడు. వెంటనే అతడిని లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న పవన్‌కల్యాణ్ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ శుక్రవారం తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. నిందితుల నుంచి 140 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, రూ.1000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాంచారుపల్లి గ్రామ శివారులోని బక్రిచెప్యాల రోడ్డుపక్కన పైపుల ఫ్యాక్టరీ దగ్గర ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడులు చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రయ్య, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనస్తాపంతో వృద్ధురాలి ఆత్మహత్య


మన్నె లక్ష్మి మృతదేహం

చేగుంట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెందిన వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగ్ మండలం వల్లూరు శివారులో జరిగింది. నార్సింగ్ ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం చంద్రగిరి గాజులరామారంకి చెందిన మన్నె లక్ష్మి(65) ఈనెల 7న సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుమారుడు మన్నె ఉమేష్ చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. నార్సింగి మండలం వల్లూరు బస్టాండ్ వద్ద స్థానికులు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసే సరికి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో పాటు వృద్ధాప్యంతో బాధపడుతూ మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుందని కుటుంబసభ్యులు తెలిపారు. కుమారుడు మన్నె ఉమేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

సిద్దిపేట.. రాఖీల తోట

పట్టణ కేంద్రంగా తయారీ

చైనా, రాజ్‌కోట్ నుంచి ముడిసరుకులు

ఇతర రాష్ట్రాలకు సైతం ఇక్కడి నుంచే సప్లై

రూపాయి నుంచి రూ.10వేల రాఖీలు కూడా అందుబాటులో..



రాఖీలను తయారు చేస్తున్న సిబ్బంది, విజయలక్ష్మి రాఖీ తయారీ సెంటర్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నింటా ముందుండే సిద్దిపేట జిల్లా కేంద్రం రాఖీల తయారీలోనూ కీలక కేంద్రంగా మారింది. చైనా, రాజ్‌కోట్ నుంచి నాణ్యమైన ముడిసరుకులు దిగుమతి చేసుకుని ఇక్కడే వినూత్నమైన రాఖీలు తయారు చేస్తున్నారు. రూపాయి నుంచి మొదలుపెట్టి రూ.పది వేల వరకు ధర పలికే ఖరీదైన రాఖీల వరకు అందుబాటులో ఉన్నాయి.

పదేళ్లుగా సిద్దిపేట కేంద్రంగా రాఖీల తయారీ



పదేళ్లుగా సిద్దిపేట కేంద్రంగా రాఖీలు తయారు చేసి తక్కువ ధరలకే నాణ్యమైన రాఖీలను అందిస్తున్నాం. లాభాపేక్ష కంటే వినియోగదారులకు మంచి సేవ చేయాలనేదే మా లక్ష్యం. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా, పిల్లలను ఆకట్టుకునేలా, పర్యావరణానికి ప్రాముఖ్యతనిస్తూ వినూత్నమైన రాఖీలను తయారు చేసి ఇస్తున్నాం.

-చీకోటి మధుసూదన్, శ్రీవిజయలక్ష్మి మెగా రాఖీ సెంటర్, సిద్దిపేట

రాఖీల తయారీతో ఉపాధి

సిద్దిపేటలో సుమారు 15 వరకు రాఖీ మ్యానుఫ్యాక్చరింగ్, హోల్‌సేల్ సెంటర్లు ఉన్నాయి. వీటి వల్ల స్థానికులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నాణ్యతతో కూడిన రాఖీలు తక్కువ ధరలకే లభిస్తుండడంతో రిటైల్ వ్యాపారులకు, వినియోగదారులకు లాభం చేకూరుతోంది.

రాష్ట్రాలు దాటిన సిద్దిపేట రాఖీలు

సిద్దిపేటలో తయారయ్యే రాఖీలకు మంచి పేరుంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, గోవా వంటి రాష్ట్రాలకూ ఇక్కడి నుంచి రాఖీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాకుండా, విదేశాల్లో ఉంటున్న తమ సోదరులకు కొరియర్ ద్వారా పంపడానికి కూడా చాలా మంది ఇక్కడి రాఖీలను కొనుగోలు చేస్తున్నారు.

ఆకట్టుకుంటున్న వెరైటీ రాఖీలు

సిద్దిపేటలో పట్టణంలో రకరకాల రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. స్వస్తిక్ గుర్తు, పూసలు, రంగు రాళ్లు, ఆధ్యాత్మిక చిహ్నాలు, విభిన్న బొమ్మలతో రూపొందించిన రాఖీలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. పిల్లలను ఆకర్షించేలా డిఫరెంట్ రాఖీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా రాఖీల షాపింగ్ కోసం యువతులు, మహిళలు దుకాణాలకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మరోవైపు, సోదరి కోసం బహుమతులుగా చీరలు, ఇతర వస్తువులను కొనుగోలు చేసేందుకు సోదరులు కూడా షాపింగ్‌లో నిమగ్నమయ్యారు. దీనితో సిద్దిపేట పట్టణంలోని రోడ్లన్నీ జనసందోహంగా మారాయి.









హుస్నాబాద్, మెదక్, గుమ్మడిదల పట్టణాల్లో రాఖీలను కొనుగోలు చేస్తున్న మహిళలు

రాఖీ పండుగ సందడి!

మెదక్/ గుమ్మడిదల/ నారాయణఖేడ్/ హుస్నాబాద్/ వెల్దుర్తి/ ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ శనివారం జరుపుకోనుండడంతో దుకాణాల్లో, మార్కెట్లలో సందడి నెలకొంది. మెదక్, గుమ్మడిదల, నారాయణఖేడ్, హుస్నాబాద్, వెల్దుర్తి పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, రహదారుల పక్కన రాఖీ దుకాణాలు వెలిశాయి. వివిధ రకాల డిజైన్లతో ఆకట్టుకుంటున్న రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో దుకాణాలకు తరలివస్తున్నారు. రాఖీలు కట్టిన తర్వాత సోదరులకు తీపి తినిపించడం ఆనవాయితీ కావడంతో స్వీట్ షాపుల్లో కూడా సందడి నెలకొంది. వ్యాపారులు వివిధ రకాల మిఠాయిలను సిద్ధం చేసి విక్రయిస్తున్నారు. రాఖీల విషయానికొస్తే, ఈసారి రూ.2 నుంచి రూ.300 వరకు ధరలు పలుకుతున్నాయి. సంప్రదాయ నూలు పోగు రాఖీలకంటే ఫ్యాన్సీ రాఖీలకే ఎక్కువ డిమాండ్ ఉంది. రాళ్లతో పొదిగిన బ్రాస్‌లెట్ రాఖీలు, వెండి, బంగారు రాఖీలు కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. నారాయణఖేడ్‌లో అయితే కుంకుమ భరిణిలతో చేసిన ప్రత్యేక ప్లేట్లు కూడా అమ్ముడవుతున్నాయి. గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం వంటి ప్రాంతాల్లో చిన్న చిన్న షెడ్లు వేసుకుని చిల్లర వర్తకులు రాఖీలు అమ్ముతున్నారు. ముఖ్యంగా మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాఖీ దుకాణాలు పెద్ద ఎత్తున ఉండడంతో యువతుల రాకపోకలతో సందడి నెలకొంది. హుస్నాబాద్‌లో శుక్రవారం సంత కావడంతో రాఖీ కొనుగోళ్లు మరింత పెరిగి పట్టణంలో జనసందోహం కనిపించింది. వెల్దుర్తిలో కూడా రంగురంగుల రాఖీలు, రకరకాల మిఠాయిలు కొనుగోలు చేయడానికి మహిళలు, చిన్నారులు ఎక్కువగా వచ్చారు.


నారాయణఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన రాఖీల దుకాణం




మెదక్ కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న ప్రభుత్వోద్యోగులు

దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలపై దుమారం

● మెదక్ కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల నిరసన

● కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

● టీఎన్‌జీవోల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్

మెదక్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మెదక్ కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. గురువారం జరిగిన రైతు మహాధర్నాలో ఆయన చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మెదక్ కలెక్టరేట్ వద్ద ఉద్యోగ సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. భోజన విరామ సమయంలో ఉద్యోగులు, టీచర్లు నినాదాలతో కలెక్టరేట్‌ను హోరెత్తించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ మాట్లాడుతూ కలెక్టర్ రాహుల్ రాజ్ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేస్తున్నారని తెలిపారు. కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఖండించారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వ అధికారిపైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, అన్ని ఉద్యోగ సంఘాలు వారికి అండగా ఉంటాయని నరేందర్ స్పష్టం చేశారు. ఈ నిరసనలో టీఎన్‌జీవో, గెజిటెడ్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రుల చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. శుక్రవారం ఆయన దుబ్బాకలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ కోసం సోనియా గాంధీని ఒప్పించిన దామోదర్ రాజనర్సింహ, నిరుపేదల కోసం కృషి చేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబాల చరిత్రను తెలుసుకోవాలన్నారు. కాళేశ్వరం డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి గెలిచిన ప్రభాకర్‌రెడ్డి చరిత్ర ప్రజలకు తెలియనిది కాదని ఆయన ఆరోపించారు. ప్రభాకర్‌రెడ్డి తన మాట తీరు మార్చుకోకపోతే, గ్రామాల్లోకి అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరించారు. దామోదర్ రాజనర్సింహ కుటుంబం ప్రజాజీవితంతో ముడిపడి ఉన్నదని, వివేక్ వెంకటస్వామి కుటుంబం వేలాది మంది పేదలకు ఇళ్లు కట్టించిన ఘనత వారిదని కొనియాడారు. వారిపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

మండలాలను చార్మినార్ జోన్‌లో కలపాలి

బీజేపీ ఆమరణ నిరాహార దీక్ష


ఆమరణ నిరహార దీక్షలో బీజేపీ నాయకులు

అల్లాదుర్గం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాజన్న జోన్‌లో ఉన్న అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాలను చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. అల్లాదుర్గం ఐబీ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు జిన్న భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఈ దీక్ష ప్రారంభమైంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ మండలాలను చార్మినార్ జోన్‌లో కలిపి, అల్లాదుర్గంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే వరకు దీక్షను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

మూతబడిన పాఠశాలలు తెరిపించేలా చర్యలు

● అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూతబడిన పాఠశాలలు తిరిగి తెరిపించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్ ఆదేశించారు. సంగారెడ్డిలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో శుక్రవారం ఎంఈవోలతో సమావేశం నిర్వహించి విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్షించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై ఆయన సమీక్షించారు.

నైపుణ్యాభివృద్ధి, శిక్షణతోనే ఉపాధి

● గీతం యూనివర్సిటీలో అప్రెంటిస్‌షిప్ అవగాహన సదస్సు

పటాన్‌చెరు రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యాభివృద్ధి, ఆచరణాత్మక శిక్షణతోనే యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన ఒకరోజు అప్రెంటిస్‌షిప్ అవగాహన వర్క్‌షాప్‌లో ఈ విషయంపై చర్చ జరిగింది. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్, ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్(ఎఫ్ఐసీఎస్ఐ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ వర్క్‌షాప్‌నకు హాజరైన తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆర్‌డీఎస్‌డీఈ) అధికారి వివి. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ (ఎన్ఏటీఎస్) ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణ విద్యా పరిజ్ఞానానికి, పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని ఆయన వివరించారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) సమన్వయకర్త పూనమ్ వర్మ, ఎఫ్ఐసీఎస్ఐ సీనియర్ మేనేజర్ పుష్పితా రాణా కెరీర్ మార్గాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సైన్స్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాజీపల్లి అక్రమ నిర్మాణాల కూల్చివేత

● రెవెన్యూ అధికారుల చర్యలు


కూల్చి వేయిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జిన్నారం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిన్నారం మండలం కాజీపల్లి పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. కాజీపల్లి 181 సర్వే నంబర్‌లో రూ.కోటి విలువైన ప్రభుత్వ స్థలంలో మూడు రోజులుగా నిర్మిస్తున్న బేస్‌మెంట్లను ఆర్ఐ జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్‌లతో కూల్చివేశారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

న్యూస్ బాక్స్

రేపు దొమ్మాటకు మంత్రి వివేక్ వెంకటస్వామి

దౌల్తాబాద్,ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలకు త్వరలో రేషన్ కార్డులు అందుకోనున్నారు. ఈనెల 10న ఉదయం 12 గంటలకు దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామ రైతు వేదికలో రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి రానున్నట్లు దౌల్తాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించొద్దు

గజ్వేల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించవద్దని గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ వి రవికుమార్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని రోడ్లపై ఏర్పాటు చేసిన రాఖీ దాకాణదారులతో ఆయన మాట్లాడారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుకాణదారులు రోడ్లపై తమ సామగ్రిని పెట్టవద్దన్నారు. ఆయన వెంట ఎస్‌ఐలు రఘుపతి, యాదగిరిరెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

ధర్మారం పిట్టల కాలనీలో శానిటేషన్

మద్దూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధర్మారం పిట్టలకాలనీలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం శానిటేషన్ పనులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, వీవో అధ్యక్షురాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అమెరికా విధానాలతో ప్రపంచ దేశాలకు ప్రమాదం

గజ్వేల్ రూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అమెరికా సామ్రాజ్యవాద విధానాలతో ప్రపంచ దేశాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం సీఐటీయూ సిద్దిపేట జిల్లాకమిటీ ఆధ్వర్యంలో క్యూబాకు సంఘీభావ నిధి కోసం కార్మికుల నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికాకు క్యూబా దేశాన్ని ఆర్థికంగా, వాణిజ్యపరంగా ఇబ్బందులకు గురి చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేణుగోపాల్, స్వామి, భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్నను యువత ఆదర్శంగా తీసుకోవాలి

చిన్నకోడూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : పండుగ సాయన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ పేర్కొన్నారు. మండలంలోని చంద్లాపూర్‌లో శుక్రవారం ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు, ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలకు జిరాక్స్‌మిషన్ వితరణ

మిరుదొడ్డి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ సంపాదించిన దాంట్లో కొంత పేదవిద్యార్థులకు సాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని ఎంఈవో ప్రవీణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు సిద్దిపేటవాసి రమేష్ కుటుంబ సభ్యులు జిరాక్స్ మిషన్‌ను అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన రాజయ్య, నర్సింలు, రవీందర్‌లు విద్యార్థులకు ప్రతి రోజు సాయంత్రం అల్పాహారం కోసం డబ్బును అందజేశారు. పాఠశాలకు అభివృద్ధి కోసం సహకరించిన దాతలకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు బాల్‌రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌కు సహకరించండి

కొమురవెల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా ఈ నెల 12న చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ సభ్యులు అందె అశోక్, పబ్బోజు రాములుచారి, అందె బీరయ్య కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఆవశ్యకత సీఎం దృష్టికి వెళ్లే విధంగా విద్యాసంస్థల బంద్‌ను చేపట్టనున్నట్లు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ అమలుచేయాలి

దుబ్బాక, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): బీసీ రిజరేషన్‌లపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు డ్రామాలాడుతున్నాయనీ, వారికి చిత్తశుద్ధి ఉంటే, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను వెంటనే ప్రకటించాలని బీసీ సంఘాల నాయకులు సవాల్ విసిరారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ బీసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 20న దుబ్బాకలో బీసీ గర్జనకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను మభ్య పెడుతున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కారు ఇప్పుడు మాటతప్పుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండుపార్టీలను బీసీలంతా నిలదీయాలని, ఈ నెల 20న జరిగే బీసీ గర్జనకు అధిక సంఖ్యలో బీసీలు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ అబ్బుల రాజలింగంగౌడ్, రణం శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.



సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి పరిధిలోని స్వయంభూ శ్రీలక్ష్మీనృసింహస్వామికుంకుమార్చనలో మహిళలు



చేర్యాల పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు

జిల్లాలో వరలక్ష్మి వైభవం


న్యూస్‌నెట్‌వర్క్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మి వ్రతాలతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లోని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్లలో పరస్పరం వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని పటేల్‌పురా శ్రీసంతోషిమాత ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి విశేష అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. సిద్దిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి పరిధిలోని స్వయంభూ శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, స్వామివారికి సేవలతో పాటు మహిళలు కుంకుమార్చన చేశారు. చేర్యాలలో ప్రజలు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరింపజేసి విశేషపూజలు జరిపారు. పట్టణంలోని రామలింగేశ్వర ఆలయ అష్టలక్ష్మి మందిరం ఆవరణలో మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. అలాగే చుంచనకోట భువనేశ్వరి మందిరంలో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.



సిద్దిపేటలో ఓ ఇంట్లో వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు



సిద్దిపేటలోని పటేల్‌పురా సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న మహిళలు





సిద్దిపేటలోని శ్రీసంతోషిమాత ఆలయంలో విశేష అలంకరణలో అమ్మవారు





సిద్దిపేటలోని శ్రీవాణి పాఠశాల డైరెక్టర్‌కు రాఖీ కడుతున్న విద్యార్థినులు, చేర్యాల మునిసిపల్ కార్యాలయంలో ఓ ఉద్యోగికి రక్షాబంధనం చేస్తున్న విద్యార్థులు

విద్యాసంస్థల్లో ముందస్తు రక్షాబంధన్





సిద్దిపేట డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, అంబిటస్‌లో చెట్లకు రాఖీ కడుతున్న విద్యార్థినులు

సిద్దిపేట కల్చరల్/చేర్యాల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రక్షాబంధన్ పండుగ నేపథ్యంలో జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్ నగర్‌లోని శ్రీవాణి స్కూల్‌లో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు రక్షాబంధనం చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సత్యంకు విద్యార్థినులు రాఖీ కట్టి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాల లో ముందస్తు రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు పట్టణంలోని వెంకటసాయి ఆస్పత్రి వైద్యులు, మునిసిపల్ కార్యాలయ అధికారులకు రాఖీలు కట్టారు.

పలుచోట్ల వృక్షాబంధన్..

సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలోని ఎర్త్ సెంటర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వృక్షాలను రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డా. గోపాల సుదర్శనం, అకాడమిక్ కో ఆర్డినేటర్ పిట్ల దాసు, అధ్యాపకులు టి. శ్రీనివాస్, మనోహర్, జగదీశ్వరచారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని అంబిటస్ పాఠశాలలో విద్యార్థులు వృక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కొన్నేళ్ల క్రితం నాటిన మొక్కలు చెట్లుగా మారి తమకు నీడనిస్తున్న పాఠశాల ఆవరణలోని చెట్లకు విద్యార్థులు రాఖీలు కట్టారు. అలాగే ఆవరణలోని సరస్వతి మాత ప్రతిమకు విద్యార్థినులు రక్షాబంధనం గావించారు.

సేంద్రియ వ్యవసాయం ఆరోగ్యానికి మేలు



ముంద్రాయి లోని వ్యవసాయ క్షేత్రం వద్ద పొలంబాట కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

నంగునూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ వ్యవసాయం మానవ ఆరోగ్యానికి మేలు చేస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిధిలోని సిరిసిల్ల బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పొలంబాటలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 కార్యక్రమం లో భాగంగా బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలోని వంగ రాజేశ్వర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. విద్యార్థులు తమ పొలాన్ని శిక్షణ కేంద్రంగా ఉపయోగించుకోవాలని రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ రీసెర్చ్ పల్లవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, జిల్లా వ్యవసాయ విస్తరణ కేంద్రం, తోర్నాల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

బెజ్జంకి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు శుక్రవారం బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ముత్తన్న పేటలో నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

(5వ పేజీ తరువాయి)

వారం రోజులుగా వరుణుడు ముఖం చాటేశాడు. దీంతో ఎండ వేడిమితో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఏసీలు, కూలర్ల వినియోగం మళ్లీ పెరిగింది. వారం తర్వాత వాతావరణంలో ఉపరితల ఆవర్తనం కారణంగా జిల్లాలో మళ్లీ వర్షాలు కురవడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం వర్షాలు కురుస్తాయని ఆశించినప్పటికీ, జిల్లాలో ఎక్కడా వర్షం పడలేదు.



ఆదర్శనగర్‌లో గుంతలమయంగా మారిన రోడ్డు



మందపల్లి గ్రామంలో వరినాట్లు వేస్తున్న కూలీలు



సిద్దిపేట శివారులోని కాలనీలో నిలిచిన వర్షపు నీరు

బస్తీ దవాఖానా పనులను త్వరగా పూర్తిచేయాలి

● సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

సిద్దిపేట ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బస్తీ దవాఖానాలో చేపడుతున్న మరమ్మతు పనులను వేగంగా పూర్తిచేయాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిద్దిపేటలోని ఆర్డీవో కార్యాలయం వద్ద నున్న బస్తీ దవాఖానాను అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పరిశీలించారు. ఈ మేరకు బస్తీ దవాఖానాలో వర్షపు నీటికి గోడకు తేమ రావడం గమనించి వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. శౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భవనం పైభాగం స్లాబ్ పైన ఆకులు, చెత్త ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ప్రేరణ, పృథ్వీ, శ్రీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి



అజ్మీర్ దర్గాలో చాదర్‌ను సమర్పించేందుకు తీసుకెళ్తున్న అత్తు ఇమామ్

సిద్దిపేట ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ శుక్రవారం అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని గుర్తు చేశారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేసి చూపెట్టిందని, కానీ కేంద్రం బీసీ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. వెంట నాయకులు గయాజుద్దీన్, అర్షద్ ఉన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

హుస్నాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఎల్కతుర్తి బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. రైతులకు సాగునీరు అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది కేసీఆర్ అయితే, రైతుల పంట పొలాలు ఎండి పోతున్నా పట్టించుకోనిది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేసి గ్రామగ్రామాన గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

'అతిథి'కి అవస్థలు

(5వ పేజీ తరువాయి)

భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక అధ్యాప సంఘం నాయకులు మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహను కలిశారు. అతిథి అధ్యాపకులకు అన్యాయం జరగదని, అవసరమైతే అదనంగా పోస్టులు మంజూరు చేసి అందరినీ సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రెగ్యులర్ అధ్యాపకుల నియామకంతో వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తే, కాంట్రాక్టు, గెస్ట్ వ్యవస్థ కొనసాగుతుందని హామీ ఇస్తున్నా.. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆరు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. కుటుంబ పోషణ భారంగా మారింది. పిల్లల ఫీజులు కూడా కట్టలేకపోతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉద్యోగ భద్రత కల్పించాలి. అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- పద్మా నేవూరి, జూనియర్ కళాశాల అతిథి అధ్యాపకురాలు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



బెజ్జంకి క్రాసింగ్‌లో హోటల్ యజమానికి సూచనలు చేస్తున్న డీపీవో

బెజ్జంకి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని డీపీవో దేవకిదేవి సూచించారు. ఫ్రైడే - డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె పలు కాలనీల్లో కలియతిరిగారు. అనంతరం మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉంటే దోమలు వృద్ధి చెంది దోమ కాటుతో వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పలు హోటళ్ల పరిసరాలను పరిశీలించి యజమానులకు ప్లాస్టిక్ గ్లాసులు వాడవద్దని సూచించారు. మండలంలోని కల్లెపల్లిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మంజుల, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



32వ వార్డులో ఇంటింటికీ మొక్కలను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు, కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

సిద్దిపేట ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్‌లు సూచించారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 31, 32 వార్డుల్లో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్లు బందారం శ్రీలత, తాడూరీ సాయిశ్వర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరాం తండాలో కార్డెన్ సెర్చ్



తండావాసులతో మాట్లాడుతున్న ఏసీపీ సదానందం

కోహెడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కోహెడ మండలం బస్వాపూర్ పరిధిలోని జ్యోతిరాం తండాలో గురువారం రాత్రి పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. హుస్నాబాద్ ఏసీపీ సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణ అందరి బాధ్యత అని వివరించారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎలాంటి పత్రాలు లేని 22 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నాపై ఆరోపణలు ప్రతిపక్షాల కుట్ర: నర్సారెడ్డి



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలోని శివులు ఇంట్లో అల్పాహారం చేస్తున్న నర్సారెడ్డి

గజ్వేల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తనపై ఆయా కుల సంఘాల నాయకులు చేస్తున్న ఆరోపణలు కేవలం ప్రతిపక్షాల కుట్రలో భాగమేనని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు ఈదుగాని శివులు ఇంట్లో శుక్రవారం ఉదయం అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనను దళిత వ్యతిరేకిగా ముద్ర వేసేందుకు ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయని, ఇటీవల రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ వద్ద జరిగిన గొడవ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. కొన్ని పార్టీలకు చెందిన నాయకులు సంఘాల పేరుతో తనను అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, సదరు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈదుగాని శివులును ప్రకటించడంతో పాటు గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్, కొడకండ్ల నర్సింలు, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మోహన్నగారి రాజు, నక్క రాములు, సురేశ్ ఉన్నారు.

నర్సారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

● కొండపాక లో దళిత మహిళల ర్యాలీ

కొండపాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కొండపాకలో దళిత మహిళలు శుక్రవారం ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్‌ను కులం పేరుతో దూషించడం సరికాదని పేర్కొన్నారు. ఆయనను వెంటనే అరెస్టు చేయాలని ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లచ్చవ్వ, అంజలి, నాగవ్వ, లక్ష్మి, గంగవ్వ, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా తెరవాలి

చిన్నకోడూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబాయి కేంద్ర కార్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామంలో శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్నకోడూరుశాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించి డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ భద్రత పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ. 120 కోట్లు, పీఎంజేజేబీవై పథకం కింద మృతుడి నామినీకి రూ. 2లక్షలు, హౌసింగ్ లోన్‌కు సంబంధించి రూ. 40 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట రిజీనల్ హెడ్ శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ జయదేవ్‌ఆర్య, డీపీవో స్వరూపరాణి, నాబార్డు డీడీఎం నిఖిల్ రెడ్డి, ఎల్‌డీఎం హరిబాబు, చిన్నకోడూరు యూబీఐ మేనేజర్ శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : సీపీఎం

చేర్యాల/కొమురవెల్లి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. బిహార్ రాష్ట్రంలోని ఓట్ల తొలగింపును నిరసిస్తూ శుక్రవారం పలు మండలాల్లో సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చేర్యాల పట్టణంలోని పాతబస్టాండు చౌరస్తాలో, కొమురవెల్లి మండలకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తొలగించిన ఓట్లను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కొంగరి వెంకట్‌మావో, బండకింది అరుణ్‌కమార్, కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, బాలకిషన్, సాయిలు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.